మంచి ఆలోచనలతో ముందుకు సాగాలి

శమీపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 13 : ప్రతిఒక్కరిలో చెడు తొలగి మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. కోయిల్‌కొండ మండలం శేరివెంకటాపూర్‌లో విజయదశమి వేడుకల్లో పాల్గొని శమీపూజ నిర్వహించి ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



అన్నాసాగర్‌లో శమీ పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, అక్టోబర్ 13 : అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. తన సొంత గ్రామమైన అన్నాసాగర్‌లో ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దసరా ఉత్సవాల్లో పాల్గొని శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఆలను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 13 : అడ్డాకులకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు సత్యనారాయణరెడ్డి చిత్రపటానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం నివాళులర్పించారు. అతడి కుమారులు చంద్రమోహన్‌రెడ్డి, సూర్యమోహన్‌రెడ్డిలను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహెముచ్, మాజీ ఎంపీటీసీ రంగన్నగౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావంతో మెలగాలి

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, అక్టోబర్ 13 : భక్తిభావంతో మరొకరికి పరోపకారిగా ప్రతి ఒక్కరూ జీవించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మక్తల్ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం రాంలీలా మైదానంలో రావణ దహన కార్యక్రమాన్ని తిలకించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాయిబాబా సేవలు చిరస్మరణీయం

సాయి బాబా చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 13 : ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, పౌర హక్కుల ఉద్యమకారుడు జీఎన్ సాయిబాబా మరణం తీరనిలోటని ప్రజా స్వామికవాదులు, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ కూడలిలో సాయిబాబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాఘవాచారి, ఖలీల్, ఆదిత్య, వెంకటేశ్వర్లు, వామన్‌కుమార్, అజీమ్, రఫీ, నాగభూషణం, మన్యంకొండ, లక్ష్మణ్‌గౌడ్, జలాలుద్దీన్, సుభాష్, రవీందర్‌గౌడ్, రాజు, మహేశ్, నర్సింహ్మ, తిమ్మప్ప, కేసీ వెంకటేశ్వర్లు, ఉదయమిత్ర, కొండయ్యతోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఆవు మృతి

దేవరకద్ర, అక్టోబర్ 13 : మండలంలోని గుడిబండలో ఆదివారం పిడుగుపడి ఆవు మృతిచెందిన ఘటన గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు కొండారెడ్డి పశువులను వ్యవసాయ పొలంలోని కొట్టంలో కట్టేశాడు ఆదివారం ఉరుములు మెరుపుతో కూడిన వర్షంతో పిడుగు ఆవుపై పడడంతో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

దేవ రకద్ర : నాగా ఉలో దుర్గా మాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

ఊట్కూరు : పులిమామిడిలో అమ్మవారిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

జడ్చర్ల : గంగాపూర్ లక్ష్మీ చెన్నకేశస్వామికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

లక్ష్మీపూర్‌లో..

మిడ్జిల్ : పూజలు చేస్తున్న భక్తులు

నవాబ్‌పేట : రుక్కంపల్లిలో..

నారాయణపేట రూరల్ : జాజాపూర్ పాఠశాల ఆవరణలో జమ్మి కార్యక్రమం నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

దేవరకద్ర : అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

దేవరకద్ర రూరల్ : ఊరేగింపులో అలంకరణలతో దుర్గామాత

భక్తిశ్రద్ధలతో.. విజయదశమి

మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేశారు. శనివారం శమీ వృక్షాలకు అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు శమీపూజ అనంతరం జమ్మిని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు అందించి ఆత్మీయతను చాటుకున్నారు. అలాగే పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. – నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 13

దేవరకద్రలో రావణ దహనం..

నారాయణపేట టౌన్ : శోభాయాత్రలో కోలాటం వేస్తున్న మహిళలు

నారాయణపేట టౌన్ : పట్టణంలోని రాంలీలా మైదానంలో ..

కృష్ణ : జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు

పాలమూరు : పూజలు చేస్తున్న టీటీడీ నిర్వాహకులు

ధన్వాడ : అమ్మ వారిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

మరికల్ : శమీ వృక్షానికి పూజలు చేస్తున్న భక్తులు

మాగనూరు : రావణ దహనం నిర్వహిస్తున్న దృశ్యం

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

మక్తల్, అక్టోబర్ 13 : మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఇంగ్లిష్ అధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పీజీలో కనీసం 55శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎస్సీ ఎస్టీలు 50శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. నీట్, సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఈ నెల 15వ తేదీలోగా కళాశాలలో దరఖాస్తు అందించాలని సూచించారు.

పేద విద్యార్థినికి ఆర్థికసాయం

బాలానగర్, అక్టోబర్ 13 : నీట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన పేద విద్యార్థినికి బాలానగర్ బీఆర్ఎస్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి ఆర్థిక సాయం అందజేశారు. తిర్మలగిరికి చెందిన దివ్య ఇటీవల నీట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించింది. ఎంబీబీఎస్‌లో సీటు సాధించినా చదువుకోవడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో వెంకటాచారి ఆదివారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

ప్రతిభ గల విద్యార్థులకు సిల్వర్ కాయిన్

మక్తల్, అక్టోబర్ 13 : ప్రతిభ గల విద్యార్థులకు బీకేఆర్ ఫౌండేషన్ చేయూతను అందిస్తుందని ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించిన 9మంది విద్యార్థులకు 10 గ్రాముల సిల్వర్ కాయిన్ అందించారు. కార్యక్రమంలో నేరెడుగం పశ్చిమార్థం పీఠాధిపతి సిద్ధలింగ మహాస్వామి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు లక్ష్మీరెడ్డి, లింగారెడ్డి, సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ గుప్త, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మానిస్తున్న బీకేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి

అవలక్షణాలు జయించడమే అసలైన దసరా

– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ డీకే అరుణ

పాల మూరు, అక్టోబర్ 13 : మనసులో ఉన్న అవలక్షణాలను జయించినప్పుడే నిజ మైన దసరా పండుగ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో దసరా వేడుకలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలుర కళాశాల మైదానంలో రావణ దహనాన్ని వీక్షించారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సంజీవ్ ముదిరాజ్, దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలి

క్రీడాకారులను అభినందిస్తున్న బాస్కెట్‌బాల్ అసోసియేషన్ నాయకులు

పాల మూరు, అక్టోబర్ 13 : రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో పథకాలు సాధించాలని బాస్కెట్‌బాల్ జిల్లా అధ్యక్షుడు అహ్మద్ జహంగీర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీకి క్రీడాకారులు తరలివెళ్లారు. వారిని ఆయన అభినందించి మాట్లాడారు. సోమవారం నుంచి సికింద్రాబాద్‌లోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న 8వ రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో జిల్లా జట్టు సత్తా చాటాలని కోరారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

జడ్చర్ల, అక్టోబర్ 13 : మున్సిపాలిటీలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి దసరాపండగ సందర్భంగా బియ్యంతోపాటు నిత్యావసర సరుకులను శనివారం మాటుబండ తండాలో మాజీ సర్పంచ్ నేనావత్ తుపక్ తండావాసులకు బియ్యం పంపిణీ చేశారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ధన్వాడ, అక్టోబర్ 13 : మండల కేంద్రానికి చెందిన రాఘవేందర్‌గౌడ్ ఇటీవల మరణించాడు. 2004 పదో తరగతికి మిత్రులు రాఘవేందర్‌గౌడ్ భార్య రాజేశ్వరికి ఆదివారం తమ వంతుగా రూ.50వేల ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు.

శాంతియుతంగా నిర్వహించాలి

నారాయణపేట, అక్టోబర్ 13 : తఖీబాబా దర్గా ఉర్సు శాంతి యుతంగా నిర్వహించాలని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 13 నుంచి 16వ తేదీ వరకు పట్టణంలోని తఖీబాబా దర్గా వద్ద ఉర్సు ఉత్సవాల నేపథ్యం లో ఆదివారం ఎస్సై ఏర్పాట్లను పరిశీలించారు.

బైక్‌పై నుంచి పడి వ్యక్తికి గాయాలు

మహ్మదాబాద్, అక్టోబర్ 13 : మండల కేంద్రానికి చెందిన దాస్ శంకర్ బైక్‌పై వస్తుండగా నంచర్ల గేట్ సమీపంలో ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. స్థానికులు 108లో మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించారు.

చెరువులో మహిళ శవం లభ్యం

బాలానగర్, అక్టోబర్ 13 : ఉడిత్యాలకు చెందిన భీమారం చంద్రమ్మ(60) మూడు రోజుల కిందట అదృశ్యమయ్యింది. కొంత కాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతోందని ఆమె కుమారుడు భిక్షపతి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చంద్రమ్మ ఆదివారం ఉదయం గ్రామ సమీపంలోని తిమ్మరాయ చెరువులో శవమై తేలింది.

ఉపకార వేతనాలకు తపాలా ఖాతాలు తెరవాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 13 : ప్రీ, పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాల కోసం మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు తపాలా కార్యాలయాల్లోనూ బ్యాంక్ ఖాతాలు తెరవవచ్చని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె.సుదర్శన్ ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 ఉపకార వేతనాల దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదల అయ్యిందన్నారు. వివిధ కోర్సులు ప్రీ మెట్రిక్, ఇంటర్, డిగ్రీ, పీజీ ఇతర కోర్సులకు అడ్మిషన్లు పొందిన వారు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోస్ట్ ఆఫీసుల్లో పోస్టల్ పేమెంట్ బ్యాంక్ సౌకర్యం ఉందన్నారు. విద్యనభ్యసిస్తున్న ఎస్సీ విద్యార్థులు (ఫ్రెష్, రెన్యూవల్) ఉపకార వేతనాలు (ఫీజు మెయింటెనెన్స్ ఛార్జీలు పొందేందుకు) పోస్టాఫీస్‌లో పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ఖాతా ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ విషయాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపళ్లు విద్యార్థులకు వివరించాలని పేర్కొన్నారు.

గెస్ట్ లెక్చరర్లకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 13 : మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కౌసర్ జహాన్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం 2024-25లో బోటనీ (వృక్షశాస్త్రం), ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్)కు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో సంబంధిత సబ్జెక్టులో ఉత్తీర్ణత (50శాతం మార్కులతో) సాధించిన వారు అర్హులన్నారు. ఆయా సబ్జెక్టుల్లో బోధించేందుకు ఆసక్తి గల వారు ఈనెల 15వ తేదీ సాయంత్రం 5గంటల్లోపు తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు.

ఒకేషనల్ జూనియర్ కళాశాలలో..

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వృత్తి విద్యా (ఒకేషనల్) జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ (సీఎస్) కోర్సు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) కోర్సు బోధించేందుకు అతిథి అధ్యాపకులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్‌కు బీటెక్ కంప్యూటర్ సైన్స్‌లో 50శాతం మార్కులతో, ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) కోర్సుకు బీఎస్సీ నర్సింగ్‌లో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ సాయంత్రం 4గంటల్లోగా కళాశాలలో విద్యార్హత ధ్రువపత్రాలతో దరఖాస్తు సమర్పించాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN

NTK-325721

WANTED

★ B.Sc. Computer Freshers 2022, 2023, 2024 Batch Male Candidates కావలెను. జీతము 17,200+ అలవెన్సులు కలవు. కాంటాక్ట్ నెం: 9848169290.

NT-336728

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748